భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

19, అక్టోబర్ 2025, ఆదివారం | భారత్ సమాచార్

# బీసీలను అణగదొక్కేందుకే కుట్ర: వెంకటేశ్వర్లు



**భారత్ సమాచార్.నెట్, భద్రాద్రి కొత్తగూడెం:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాలు ఇచ్చిన బంద్‌కు పినపాక మండలంలో ఏ ఒక్క పార్టీ నాయకుల సహకారం లేదని టీడీపీ మండల అధ్యక్షుడు తోటా వెంకటేశ్వర్లు మండిపడ్డారు. శనివారం ఉదయం ఈ బయ్యారం క్రాస్ రోడ్డులో మాట్లాడుతూ.. టీడీపీ ఆధ్వర్యంలో బంద్ కొనసాగిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు బీసీలను అణగదొక్కేందుకే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ టీడీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## మరిన్ని కథనాలు

మణుగూరులో బంద్ ప్రశాంతం

© 2025 Bharath Samachar 